నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 04 ఏప్రిల్ 2025 | పేజీలు 8

## నాగబాబుకు అభినందనలు తెలిపిన నూనె



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎమ్మెల్యేల కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలో జనసేన పార్టీ నుంచి ఎమ్మెల్సీగా నియమితులైన కొణిదల నాగబాబును జనసేన సీనియర్ నాయకుడు నూనే మల్లికార్జున యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## డీపీఆర్సీ భవనం పరిశీలన

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రూరల్ కొత్తూరులో అసంపూర్తిగా నిర్మించిన డీపీఆర్సీ భవనాన్ని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ గురువారం పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఆమెవెంట జడ్పీ సీఈవో ఉన్నారు.

### ఏపీలో గిరిజన మహిళల అభివృద్ధికి
## కేంద్రం సాయం ఏంటి ?

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన మహిళల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు ఏంటని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం ఆయన లోక్‌సభలో ఈ విషయమై పలు ప్రశ్నలు వేశారు. జాతీయ గిరిజన ఆర్థిక, అభివృద్ధి సంస్థ ద్వారా ఆదివాసీల ఆదాయం, స్వయం ఉపాధి కోసం అమలు చేస్తున్న పథకాల వివరాలు ఆరా తీశారు. ఆదివాసీ మహిళా సశక్తికరణ్ యోజన గిరిజన మహిళలకు ఏ మేరకు సహాయం చేస్తోందని, గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన మహిళలకు ఇచ్చిన రుణాల వివరాలు తెలియజేయాలన్నారు. వీరికి ఇస్తున్న రుణాన్ని రూ.10 లక్షలకు పెంచే ఆలోచన ఏదైనా ఉందా.. అని వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర గిరిజనాభివృద్ధి శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయికే లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వివిధ పథకాల కింద ఆదాయ ఉత్పత్తి కార్యకలాపాలు/స్వయం ఉపాధిని చేపట్టేందుకు అర్హులైన షెడ్యూల్డ్ తెగలకు రాయితీ రుణాలను అందిస్తుందన్నారు.






# మునిసిపాలిటీని నడిపిస్తున్న అదృశ్య శక్తి ఎవరు ?

### రెవెన్యూ అధికారుల ఉద్వాసన ఆ శక్తి పనేనా !

**కావలి, మేజర్‌న్యూస్ :**

కావలి మునిసిపాలిటీ గ్రేడ్ వన్ ప్రజలకు పారిశుధ్యంలోనూ ఇంజనీరింగ్ విభాగంలోనూ ప్రజలకు ఎక్కడ కూడా ఏ విషయంలో కూడా మున్సిపాలిటీ తరపున ఇబ్బందులు లేకుండా చూడాలని ఉద్దేశ్యంతో అధికారులను నియమించారు. అయితే అందుకు విరుద్ధంగా కావలి మున్సిపాలిటీ తీరును బహిర్గతం చేస్తుంది కావలి మున్సిపాలిటీని ఒక అదృశ్య హస్తం.. వెనకుండి నడిపిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కావలి పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ జీవో ఇవ్వకపోయినప్పటికీ ఎంకరోజ్‌మెంట్ టాక్స్‌లు ఇష్టానుసారంగా పెంచడం వాటి విషయ ప్రశ్నిస్తే.. ఇది ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశమని తెలపడం జరిగింది. అయితే బుధవారం రాత్రి కావలి మున్సిపాలిటీలో అసలు ఏం జరిగింది.. ఎందుకు ఆ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లపై ఉద్వాసన.. ఎవరు చెబితే ఈ ఆదేశాలు జారీ చేశారు.. అసలు కావలి మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నించినందుకా.. లేక ఉన్నతాధికారులు వ్యతిరేక కార్యకలాపాలు చెప్పినప్పుడు అవి చేయక చేయకపోవడం వలన.. లేక ఏదైనా పనులు చేస్తున్నప్పుడు ఉన్నతాధికారులకు ఇవ్వాల్సిన మామూళ్లను ఇవ్వడం లేదని కావలి పట్టణంలో ప్రజలకు ఈ మున్సిపాలిటీ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై కావలి పట్టణంలో జోరుగా సాగుతున్న చర్చ. ఆక్రమిత పన్నులు గతంలో టౌన్ ప్లానింగ్ వారికి ఇచ్చేవారు. వారు సక్రమంగా వసూలు చేయడం లేదనో.. లేక అవి ఉన్నతాధికారులకు ముడుపులు చెల్లించడం లేదనో.. అనే వంకతో వారిని మార్చేసి ఈసారి -మిగతా 2లో

## మర్రిపాడులో కలెక్టర్ పర్యటన



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :**

మర్రిపాడు మండలంలోని డీసీపల్లి, రామానాయుడుపల్లి గ్రామాల్లో గురువారం జిల్లా కలెక్టర్ ఆనంద్ పర్యటించారు. ఈ సందర్భంగా డీసీపల్లి గ్రామంలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీఎం సూర్య ఘర్ పథకాన్ని ఆయన పరిశీలించారు. ఈ పథకాన్ని ఏర్పాటు చేసుకున్న ఇంటి యజమానితో కలెక్టర్ మాట్లాడి ప్రస్తుత విద్యుత్ చార్జీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్సిడీ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో భాగంగా డిసిపల్లి చెరువు కట్ట వద్ద పశువుల నీటి తొట్టెలకు శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి, పని వివరాలు, కూలీలకు పడుతున్న వేతనాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవిదృష్ట్యా కూలీలు జాగ్రత్తలు తీసుకొని పనులు చేసుకోవాలన్నారు. అనంతరం రామానాయుడు పల్లి గ్రామంలోని సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్కో సెజ్ అభివృద్ధిపై మరోసారి ఎంపీ వేమిరెడ్డి భేటీ

- ఇఫ్కో సీఈవో ఉదయ్ శంకర్ అవస్థిని కలిసిన ఎంపీ వేమిరెడ్డి
- ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనపై చర్చ
- ఇఫ్కోలో పరిశ్రమలు తీసుకువచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసిన సీఈవో

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లా సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. ఇఫ్కో కిసాన్ సెజ్ అభివృద్ధిపై మరోసారి ఇఫ్కో సీఈవో డాక్టర్ ఉదయ్ శంకర్ అవస్థితో భేటీ అయ్యారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలోని ఆయన కార్యాలయానికి వెళ్లిన ఎంపీ వేమిరెడ్డిని.. ఉదయ్ శంకర్ అవస్థి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయనతో వివిధ అంశాలపై కూలంకషంగా చర్చించారు. కొడవలూరు మండల పరిధిలో ఉన్న ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు స్థాపించాలని ఇటీవల ఎంపీ వేమిరెడ్డి.. ఇఫ్కో సీఈవో, ఛైర్మన్‌ను కలిసి విజ్ఞప్తి చేసిన విషయం విదితమే. అనంతరం మరోమారు సంస్థ సీఈవో డాక్టర్ ఉదయ్ శంకర్ అవస్థితో గురువారం ప్రత్యేకంగా భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. 2770 ఎకరాల -మిగతా 2లో



# పాదచారుల మార్గంపై ఆక్రమణలు తొలగించండి





## కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర వ్యాప్తంగా ఉన్న అన్ని ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించి, పాదచారుల నడకకు అంతరాయం లేకుండా చూడాలని ఫుట్‌పాత్‌లను సుందరంగా తీర్చిదిద్దాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలో భాగంగా స్థానిక 16 వ డివిజన్ రాంజీ నగర్,తదితర ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చిల్డ్రన్స్ పార్క్ రోడ్డులో పాదచారుల మార్గాన్ని ఆక్రమించి వివిధ రకాల వ్యాపారాలు కొనసాగిస్తున్నారని, ఆయా దుకాణాలను తొలగించి పాదచారుల మార్గాన్ని పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో స్థానిక వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి, ఖాళీ స్థల పన్నులు విధించి వసూలు చేయాలని ఆదేశించారు. వివరాలు తెలియని ఖాళీ స్థల యజమానుల సమాచారాన్ని సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి సేకరించాలని సూచించారు. పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో స్థానిక వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు అనుమతులు లేని భవన నిర్మాణాలను గుర్తించి,పిల్లర్ల స్థాయిలోనే నిర్మాణాలను ఆపేయాలని ఆదేశించారు. పట్టణ ప్రణాళిక విభాగం మంజూరు చేసిన ప్లాను కాపీని నిర్మాణ సమయంలో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నిరుపయోగంగా వదిలేసిన వాహనాలు, వైర్లు, తీగలు, ఇతర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. మురుగునీటి ప్రవాహానికి అడ్డంకిగా డ్రైన్ కాలువలపై నిర్మించిన ర్యాంపులను అవసరమైన మేరకు తొలగించి ప్రవాహానికి అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో వార్డు శానిటేషన్ కార్యదర్శులు డివిజన్ వ్యాప్తంగా అన్ని డ్రైన్ కాలువలలో పూడికతీత పనులను క్రమం తప్పకుండా చేపట్టి, సిల్టును ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. కాలువలలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు వేయకుండా స్థానికులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా చిల్డ్రన్స్ పార్క్ సమీపంలోని మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని కమిషనర్ తనిఖీ చేశారు. శుద్ధి కేంద్రంలో జరుగుతున్న మరుగునీటి శుద్ధి పనులను కమిషనర్ పర్యవేక్షించారు. అనంతరం సమీపంలోని చెత్త నుంచి ఎరువు తయారీ కేంద్రాన్ని కమిషనర్ సందర్శించి పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి ప్రకాష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సహకరిస్తేనే రీ సర్వే విజయవంతం : కలెక్టర్



**దుత్తలూరు, మేజర్‌న్యూస్ :** రైతులంతా సహకరిస్తేనే రీ సర్వే విజయవంతంగా ముందుకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నందిపాడు ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో సక్ష్యం పథకం కింద చేపట్టిన ఇంకుడుగుంతు, పెరటితోట, పంపిణీ చేసిన సామాగ్రితో పాటు చిన్నారుల ఎత్తు, బరువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వెంకటంపేట సచివాలయంలో రీ సర్వే పై రైతులతో గ్రామసభ నిర్వహించి అవగాహన కల్పించి ర్యాలీ చేపట్టారు. గ్రామానికి సమీపంలో ఉపాది హామీ పథకం కింద మూగజీవాల తాగునీటి కష్టాలు తీర్చే నీటితొట్టి నిర్మాణానికి భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రిటీష్ కాలంలో భూముల రీ సర్వే జరిగిందని, వందేళ్ల తరువాత మరలా ఇప్పుడు జరుగుతుందన్నారు. గతంలో చైన్ల ద్వారా రీ సర్వే చేసేవారని, ప్రస్తుతం జీపీఎస్ విధానంలో రీ సర్వే చేస్తుండడంతో ఏలాంటి తప్పిదాలు ఉండవన్నారు. పట్టా, అసైన్మెంట్ భూముల్లో వివాదాలు అధికంగా ఉన్నాయని, రీ సర్వేను సద్వినియోగం చేసుకుని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. మళ్లీ సర్వే ఎప్పుడు జరుగుతుందో చెప్పలేమన్నారు. రైతులకు నోటీసులు జారీ చేసిన అనంతరమే రీ సర్వే చేపట్టాలన్నారు. రైతులు సైతం నోటీసులను అందుబాటులో ఉంచుకుని పేర్లు, విస్తీర్ణం సరి చూసుకోవాలన్నారు.అలాగే దుత్తలూరు సెంటర్ లో ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకంలో భాగంగా ఓ ఇంటిపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్‌ను పరిశీలించి, ఇంకా గ్రామంలో ప్రతిఒక్కరు సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసుకునేలా అవగాహన ప్రజలకు కల్పించలని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దారు నాగరాజు, ఎంపీడీవో మల్లికార్జున, సీడీపీవో సునీత, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈలు మణికుమార్, రామకృష్ణరావు, విద్యుత్ శాఖ అధికారులు, రామకృష్ణరావు పాల్గొన్నారు.

# సందడే సందడిగా ఓవెల్ ఐసీఓ స్కూల్ వార్షికోత్సవం



**నెల్లూరు, మేజర్‌న్యూస్:** నెల్లూరు రూరల్ అన్నమయ్య సర్కిల్ శ్రీనగర్ వద్ద గల ఓవెల్ ఐసిఓ స్కూల్లో గురువారం సింటిల్లేషన్స్ పేరుతో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాఠశాల, కళాశాల డైరెక్టర్ వేణు, సిఇఓ ప్రమీల, ప్రిన్సిపాల్ రమణ నాయుడు పాల్గొని దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాలుగో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు 600 పైగా విద్యార్థులు భరత నాట్యం, కూచిపూడి, జానపద గేయాలు, నాటకాలు, మిమిక్రీలు కరాటీ, ఏకపాత్రాభినయం మొదలైన వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు తమదైన టాలెంతో ఆడిపాడారు. పాఠశాలలో నిర్వహించిన వివిధ రకాల పరీక్షల్లో, ఆటలలో ప్రథమస్థానం వచ్చిన విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ బహుమతిగా అందించారు. డైరెక్టర్ వేణు మాట్లాడుతూ చిన్నారులు వివిధ రాష్ట్రాల వేషభాషలను సంప్రదాయలను కళ్ళకు కట్టినట్లు చూపిస్తూ చేసిన నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. తల్లిదండ్రులు వేసవి సెలవుల్లో పిల్లల్లో జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని సూచించారు. ప్రిన్సిపాల్ యు.రమణ నాయుడు మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు స్వీయ రక్షణ, పబ్లిక్ స్పీకింగ్, ఒత్తిడిని జయించే నైపుణ్యం,సామాజిక సత్ప్రవర్తన, విదేశీ భాషలో ఎలాంటి పరిస్థితుల్లోనైనా జీవించగలిగే నేర్పు వంటి లక్షణాలు, భారతదేశం సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు మర్చిపోకూడదని సూచించారు. కార్యక్రమంలో జియం.మహదేవయ్య, ఈడి.బాలు,ఇంచార్జ రహమతున్నిషా, కన్వీనర్ నాగలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇఫ్కో సెజ్ అభివృద్ధిపై మరోసారి ఎంపీ వేమిరెడ్డి భేటీ

*(మొదటి పేజీ తరువాయి)*

భూమి అందుబాటులో ఉందని, పరిశ్రమలు వస్తే జిల్లా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుతాయని ఆయన వివరించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఉదయ్ శంకర్ అవస్థి.. తమ పరిధిలో పరిశ్రమలు వచ్చేలా కృషి చేస్తామని ఎంపీ వేమిరెడ్డికి హామీ ఇచ్చారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు ఏర్పాటుకు తమ మద్దతు ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా డా.ఉదయ్ శంకర్ అవస్థి.. ఎంపీ వేమిరెడ్డికి కీలక సూచన చేశారు. ఎంపీగా మీ పరిధిలో పారిశ్రామికవేత్తలను కిసాన్ సెజ్‌లో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని కోరారు. పారిశ్రామిక వేత్తలతో మాట్లాడి, సెజ్‌లో కంపెనీలు ఏర్పాటు చేసేలా ఆహ్వానించాలని సూచించారు. ఎంపీ చొరవతో ఎవరైనా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కంపెనీల ఏర్పాటుకు ముందుకు వస్తే.. తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని వెల్లడించారు.

## మున్సిపాలిటీనీ నడిపిస్తున్న అదృశ్య శక్తి ఎవరు ?

*(మొదటి పేజీ తరువాయి)*

ఎంకరోజ్‌మెంట్ పన్నులను సచివాలయాలకు అప్పజెప్పడం జరిగింది. ఈ సచివాలయం సిబ్బంది ఇష్టానుసారంగా పన్నులు రెండున్నర వేల నుండి సుమారు 20 వేల దాకా వేయడం జరిగింది. ఒక్కసారిగా ప్రజల్లో వీరి వల్ల భయాందోళన నెలకొంది. ఒక షాపు రెంటుకు తీసుకొని నడిపిస్తుంటే, దాని బాడుగ 10 వేల నుంచి 15 వేల దాకా ఉంటుంది. మరి ఈ మున్సిపల్ ఎన్‌క్రోచ్‌మెంట్ టాక్స్ ఏంది.. అని తమలో తాము మదన పడిపోవడం మనం చూస్తున్నాం. ఈ విషయాలన్నీ కూడా కావలి ఎమ్మెల్యేకు చెడ్డపేరు తీసుకొస్తుందని, ఏది ఏమైనప్పటికీ మున్సిపాలిటీని గాడిలో పెట్టాలని, ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని మున్సిపాలిటీపై సమగ్ర విచారణ జరిపించి, ప్రజలకు మున్సిపాలిటీ ద్వారా అందాల్సిన సేవలు అందించేందుకు ఆదేశాలు జారీ చేయాలని కావలి పట్టణ ప్రజలు ప్రజా సంఘాలు భావిస్తున్నారు.

## ఘనంగా తల్లిపాల నిధి ప్రథమ వార్షికోత్సవం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్ :** తల్లి సృష్టికి ప్రతి సృష్టి అంటూ తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రి లో తల్లిపాల నిధి ద్వారా అ మ్మతనానికి మరింత ప్రాధా న్యత ఉందని తిరుపతి స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్వి కుమార్ అన్నారు. గురువారం ఉదయం మెటర్నిటీ ఆసుపత్రులు రోటరీ తల్లిపాల నితి ప్రథమ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆయన పుట్టిన బిడ్డల ఆకలి తీర్చడమే కాక రోగనిరోధక శక్తిని పెంచే తల్లిపా లను అందించడానికి ముందుకు వచ్చిన తల్లులకు వందనం అన్నా రు. సభకు అధ్యక్షత వహించిన ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివి చంద్రశేఖరన్ మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో 20 047 లీటర్ల తల్లిపాలను సేకరించి 3475 మంది తల్లి పాలు అవసర మైన పిల్లలకు పంపిణీ చేయడం రోటరీ క్లబ్ చేస్తున్న అత్యుత్తమ సేవ అని కొనియాడారు పల్లి పాల నిధి చైర్మన్ టెంకాయల దామోదరం కో చైర్మన్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సోము రవికుమార్ మాట్లాడుతూ తల్లులు తమ బిడ్డలకు ఇవ్వగా మిగిలిన పాలను తల్లిపాల నిధి కి దానం చేసి తల్లిపాలకు నోచుకోని పిల్లలను ఆదుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కిరీటి డాక్టర్ పార్థసారథి డాక్టర్ ఆర్ఆర్ రెడ్డి డాక్టర్ రవి ప్రభు డాక్టర్ బాలకృష్ణ నాయక్ డాక్టర్ ఉషా కళావతి తదితరులు పాల్గొన్నారు.

## శారదమ్మకు ప్రముఖుల నివాళి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ పి.మునిరెడ్డి సతీమణి స్వర్గీయ పి శారదమ్మ శుభస్వీకరణ కార్యక్రమం వారి కుమారులు పి.సుధీర్ కుమార్ రెడ్డి, పి.నవీన్ కుమార్ రెడ్డి, భువన్ కుమార్ రెడ్డి,జీవన్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం మంగళం రోడ్డులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి,మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, తెలంగాణ వ్యవసాయశాఖ మాజీ మంత్రి టిఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి,నగర మేయర్ డాక్టర్ శిరీష, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్‌సి మునికృష్ణ, మబ్బు దేవనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ, పులిగోరు మురళి కృష్ణారెడ్డి, కేతం జయచంద్ర రెడ్డి, కార్పొరేటర్లు ఎస్‌కే బాబు,అన్నా అనిత, నర్సింహాచారి, ప్రముఖ వైద్యులు శారదమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఎన్ఎస్ఎస్ జిల్లా ఖ్యాతిని చాటిన ఇథాకా ఇంటర్నేషనల్ విద్యార్థులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఎంతో ప్రతిష్టాత్మకమైన నేషనల్ స్పేస్ సొసైటీ ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టు 2025కు హాజరైన ఇథాకా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభను చూపి వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచి జిల్లా ఖ్యాతిని ప్రపంచ దేశాలల్లో చాటారని ఆ పాఠశాల చైర్మన్ ఎం.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఇథాకా ఇంటర్నేషనల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. వరుసగా మూడ వ సంవత్సరం ఈ అవార్డులను తమ పాఠశాల విద్యార్థులు సొంతం చేసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ పోటీలకు 30 దేశాలకు చెందిన 29వేల మంది విద్యార్థులు హాజరైయ్యారన్నారు. ఇథాకా ఇంటర్నేషన్ స్కూల్కు చెందిన ముగ్గురు విద్యార్థులు హాజరు కాగా ఇద్దరు అవార్డులను సొంతం చేసు కున్నారన్నారు. గ్రేడ్-10 విభాగంలో మన్నూరు మహిక్షిత్ రెడ్డి అత్యుత్తమ ప్రాజెక్టును ప్రవేశపెట్టి ప్రపంచ స్థాయిలో రెండవ స్థానాన్ని సొంతం చేసుకున్నారన న్నారు. గ్రేడ్-8 విభాగంలో మొహమ్మద్ అమాన్ ఒక వినూత్నమైన ప్రాజెక్టు నాటిలస్ ప్రదర్శించి ప్రపంచ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచారన్నారు. ఈ విజయాన్ని సొంతం చేసుకొని ప్రపంచ స్థాయిలో తమ పాఠశాలకు, జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చిన విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాలలో విద్యార లకు విద్యాబోధన చేయడంతోపాటు, వారి ఆలోచనలను, మేధాశక్తిని గుర్తించి ప్రోత్సహిస్తు పోటీ పరీక్షలల్లో పాల్గొనే విధంగా శిక్షణ ఇస్తున్న అధ్యాపకులు జీఎం జీవన్, అకడమిక్ డైరెక్టర్ రాణి, ప్రిన్సిపల్ శోభన లక్ష్మినారాయణన్ అభినందించారు.

# విద్యార్థిని ఆత్మహత్య



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని వందూరుగుంటకు చెందిన కాకి నిహారిక (12) అనే విద్యార్థిని గురువారం తమ ఇంటిలోని బాత్‌రూమ్‌లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానిక జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిహారిక ఆరవతరగతి చదువుతోంది. రోజుటిలాగే స్కూల్‌కు వెళ్ళి మధ్యాహ్నం ఇంటికివ వచ్చి ఇంట్లోని బాత్‌రూమ్‌లో ఉరేసుకొని మృతిచెందింది. బాలిక కన్పించనందున తల్లి, ఇరుగుపొరుగువారు గాలించగా బాత్‌రూమ్‌లో ఉరేసుకొని మృతిచెంది ఉండడం గమనించారు. మృతదేహాన్ని వెలుపలికి తరలించారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ షేక్ జిలానీ ఆ ఇంటిని, బాత్‌రూమ్‌ను, బాలిక మృతదేహాన్ని పరిశీలించారు. కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకై ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. నిహారిక మృతికి కారణాలు తెలియరావడం లేదు. తండ్రి మందలించాడని ఆమె ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని అక్కడ కొందరు అభిప్రాయపడ్డారు. దర్యాప్తులో కారణాలు వెల్లడికావాల్సి ఉంది.

# పథకాలెన్ని అమలుచేసినా, ఉచితాలెన్ని అందించినా పెరగని విద్యార్థులు

▶▶ గతంలో విలీనంతోనే హూనం ▶▶ ఆత్మకూరులో రెండుపాఠశాలల్లో సున్న నమోదు ▶▶ పెరుగుతున్న డ్రాపవుట్స్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వాలు విద్యకోసం ఎన్ని పథకాలు అమలుచేసినా, ఉచితాలెన్ని అందించినా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగకపోతుండగా డ్రాపవుట్స్ పెరిగిపోతున్నారు. ఎక్కడ చూసినా నిత్యం పలు దుకాణాల్లో పనిచేస్తూ, చెత్తకాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు సేకరిస్తూ దర్శనమిస్తున్నారు. గురువారం మేజర్‌న్యూస్: పరిశీలించగా పలుచోట్ల బాలురు చెత్తకాగితాలు, ప్లాస్టిం వస్తువులు సేకరిస్తూ కన్పించసాగారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన జివో 117ను రద్దుచేయడంతో ఇకనైనా గ్రామీణ ప్రాంత పాఠశాలల మనుగడ సాగిస్తాయా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. జాతీయవిద్యావిధానానికి అనుగుణంగా గత ప్రభుత్వం పలు పాఠశాలలను సమీప పాఠశాలల్లో విలీనంచేస్తూ 117జివో విడుదల చేసి అమలుచేయడంతో అనేక పాఠశాలలు మూతపడడం, పలు పాఠశాలలు 10లోపు విద్యార్థులతో సాగుతుండడం జరుగుతోంది. ఈప్రభుత్వం ఆ జివోను రద్దుచేసి కొత్తగా మాడల్‌స్కూళ్ళు ఏర్పాటు, క్లస్టర్ విధానం అమలు, ప్రాథమికోన్నత పాఠశాలలను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనంచేసేలా నిర్ణయించారు. గతంలో ఉన్నతపాఠశాలల్లో విలీనంచేసిన 3, 4, 5తరగతుల విద్యార్థులను మళ్ళీ ప్రాథమిక పాఠశాలలకే పంపేలా నిర్ణయించారు. దాంతో గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు మనుగడ సాగిస్తాయా అని సందేహిస్తున్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం



చేస్తాం, విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తుకు ప్రాథమిక దశలోనే పునాదులు వేస్తాం, ఆంగ్లమాధ్యమం ప్రవేశపెడుతున్నాం, చిన్నారులందరినీ సర్కారుబడులకు రప్పిస్తాం, అమ్మఒడి, మధ్యాహ్నంభోజనం, విద్యాదీవెన, విద్యాకానుక, యూనిఫారం దుస్తులు, బూట్లు,టైలు, పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇస్తాం అంటూ ఎన్నెన్నో ప్రయోగాలను వైసిపి ప్రభుత్వం అమలుచేసినా తీరా చూస్తుంటే ఏఏటికాఏడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. డ్రాపవుట్స్ సంఖ్య పెరిగినట్లుగా కన్పించసాగింది. తల్లిదండ్రులు కాన్వెంట్లపై మోజు పెంచుకుంటున్నారు. ఆత్మకూరు మండలంలో గత 2విద్యాసంవత్సరాలు, ఈ విద్యాసంవతర్సరం పరిశీలిస్తే విద్యార్థుల సంఖ్య పెరగకపోగా తగ్గిపోయింది. గత ప్రభుత్వ హయాంలో తరగతుల విలీనం, కొత్తతరగతుల ఏర్పాటు తదితర కారణాలతో విద్యావ్యవస్థ అస్థవ్యస్థంగా మారింది. తాజా తెలుగుదేశం ప్రభుత్వం ఫ్లస్‌టు రద్దు, తరగతుల విలీనం రద్దు తదితర నిర్ణయాలను తీసుకుంటుండడంతో ఇకనైనా విద్యావ్యవస్థ గాడినపడుతుందా అని జనాలు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. ఆత్మకూరు మండలంలో ఈ విద్యాసంవత్సరం పరిశీలిస్తే ఉన్నతపాఠశాలలు 13, ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలు 63 ప్రభుత్వపరంగా ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరం ఆరంభమై అడ్మిషన్లు పూర్తయ్యాక పరిశీలించగా ఈ76పాఠశాలల్లో 1నుండి10తరగతుల విద్యార్థుల సంఖ్య 4483గా ఉండగా 13 ఉన్నత పాఠశాలల్లో 2817మంది విద్యార్థులు కాగా మిగతా 63 ప్రాథమిక పాఠశాలల్లో కేవలం 1664మంది మండలంలో మాత్రమే ఉన్నారు. సగటున ఒక పాఠశాలకు 26.4మంది ఉన్నారు. మండలంలోని రావులకొల్లు, ఆరవేడుజంగాలపల్లి, అల్లీపురం పాఠశాలల్లో విద్యార్థులు గతంలో ఉన్నవారు వెళ్ళిపోగా ఈదపా సున్న నమోదు కావడంతో ఆపాఠశాలలు మూతపడ్డాయి. మండలంలోని 10మందికన్నా విద్యార్థులు తక్కువగా 9పాఠశాలలు, 25మందికన్నా తక్కువగా 22పాఠశాలలున్నాయి. సాతానుపల్లి పాఠశాలలో 6మంది, చెర్లోయడవల్లి పాఠశాలలో 8మంది, మురుగుళ్ళమెయిన్ పాఠశాలలో నలుగురు, అప్పారావుపాళెం ఈస్ట్ ఎస్‌సి పాఠశాలలో 7మంది, ఆత్మకూరు ఈస్ట్ పాఠశాలలో 10మంది, ఎల్ఆర్‌పల్లి ఉర్దుపాఠశాలలో ముగ్గురు, ఎల్ఆర్‌పల్లి మెయిన్ పాఠశాలలో 6మంది, వాసిలి ఎస్‌సి పాఠశాలలో 5మంది, పేరారెడ్డిపల్లి ఎస్టీ పాఠశాలలో 7మంది, రావులకొల్లు పాఠశాలలో ముగ్గురు మాత్రమే విద్యార్థులుండడంతో ఈ పాఠశాలల మనుగడ



ప్రశ్నార్థకంగా మారింది. ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్‌పల్లి ఉర్దుపాఠశాలలో 2021-22లో ఒక్క విద్యార్థి, ఒక ఉపాధ్యాయుడు, 2022-23లో నలుగురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు, ఈదపా ముగ్గురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు, ఒక స్వీపర్‌కూడా పనిచేస్తుండగా ఈపాఠశాలకు రెండు పక్కా భవనాలుండగా రిపేర్లు, బాత్‌రూముల నిర్మాణాన్ని ప్రభుత్వం 12లక్షల రూపాయలుతో చేసింది. రావులకొల్లులో గత ఏడాది ఐదుమంది, ఈదపా ముగ్గురు విద్యార్థులు కాగా రెండు భవనాలుండగా మళ్ళీ 17లక్షల రూపాయలతో భవనాలు నిర్మించారు. నాడు-నేడు అంటూ అవసరం ఉన్నాలేకున్నా లక్షలాదిరూపాయలు వెచ్చించడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5తరగతులను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో ఈపరిస్థితి ఏర్పడింది. వ్యవస్థ అస్థవ్యస్థంగా మారింది. మొన్నటిదాకా అధికారంలో ఉన్న ప్రభుత్వం విద్యావ్యవస్థలో అనేకచట్టాలు తేవడం, అనేక యాప్‌లు ప్రవేశపెట్టడం, అనేక పథకాలు అమలు చేయడం అందరికీ తెల్సిందే. దాంతో వ్యవస్థ బాగా దెబ్బతిన్నదని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిణామాలతో అనేకమంది తల్లిదండ్రులు తమ బిడ్డలను వ్యవప్రయాసలతో ప్రవేటు స్కూళ్ళలో చేర్చుతున్నారు. ఇక 14సంవత్సరాల లోపు చిన్నారులు బడి బయట ఉండరాదని, అనేక చట్టాలు అమలు చేస్తున్నా చిత్తుకాగితులు సేకరించడం, ఇతరత్రా పనుల్లో నిత్యంత బయట డ్రాపవుట్స్‌గా కన్పిస్తున్నారు. ఆత్మకూరు మండలంలో ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు 76కాగా 2021-22లో 5503మంది విద్యార్థులు కాగా 2022-23లో 5126మందిగా, ఈదపా 4481మంది విద్యార్థులున్నారు. ఏటా ఎన్నెన్నో కోట్ల రూపాయలతో అనేక కార్యక్రమాలు అమలుచేస్తున్న ప్రయోగాలు చేస్తున్నా విద్యార్థుల సంఖ్య తగ్గుతూనే ఉండగా ఒక్క ఆత్మకూరు మండలంలోనే రెండు పాఠశాలల్లో సున్ననమోదు, 10మందికన్నా విద్యార్థులన్న పాఠశాలలు 10 కాగా 25మందికన్నా తక్కువగా 22పాఠశాలలుండడం గమనార్హం, ముగ్గురు, నలుగురు, ఐదుమంది విద్యార్థులన్నచోట వారు ఖచ్చితంగా ఆ పాఠశాలలో చదివేవారేనా, పాఠశాల ఉనికికోసం ఒకటి,రెండు పేర్లు తూతూమంత్రంగా నమోదుచేశారా అనే సందేహంకూడా ఉంది. పలు ప్రాథమిక పాఠశాలల్లోనుండి 3, 4, 5తరగతుల విద్యార్థులను సమీప ఉన్నత పాఠశాలలకు పంపినా అక్కడ వారికి ప్రత్యేకంగా ఉపాధ్యాయులను మాత్రం నియమించలేదు. ఉన్నత పాఠశాలలో జూనియర్‌కాలేజి అని ప్రకటించిన ప్రభుత్వం ఆత్మకూరులో రెండేళ్ళ క్రితం ఒక మహిళా జూనియర్ కాలేజిని ప్రారంభించి ఒక్కరినీకూడా సిబ్బందిని, అధ్యాపకులను నియమించనందున ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులే బోధించగా పరిక్షల్లో ఈకాలేజిలో అత్యధికంగా విద్యార్థినిలు ఇంటర్‌లో ఫెయిల్‌కాగా ప్రభుత్వం తమ ప్రయోగం విఫలమైందని భావించి కాలేజిని మూసివేశారు. ఈనూతన ప్రభుత్వం గత చట్టాలను మార్చి అస్థవ్యస్థంగా మారిన విద్యావ్యవస్థను సక్రమబాటలోకి తేవాలని, విద్యార్థులు అధికంగా కోట్లాదిరూపాయలు వెచ్చించే ప్రభుత్వపాఠశాలల్లో చేరేలా చూడాలని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు.

# అమ్మవారి విగ్రహం మేము తయారు చేయించింది

● 12వ శతాబ్దంది కాదు ● త్రిపుర భైరవి విగ్రహాన్ని మాకు అప్పగించాలి ● బాధితురాలు ఉలవపాటి మల్లిక

**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వివిఎంఆర్ నగర్‌లో ఇటీవల దొరికిన దేవతా మూర్తి విగ్రహం తాము తయారు చేయించిందని ఇది 12వ శతాబ్దం కాదని ఉలవపాటి మల్లిక పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని లస్సీ సెంటర్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 1997వ సంవత్సరం నుంచి తాను వివిఎంఆర్ నగర్‌లో నివాసం ఉన్నామని, పిల్లల చదువుల నిమిత్తం సయ్యద్ మంజూర్ అహ్మద్ దగ్గర నా ఇంటి పత్రాలు, బ్యాంకు చెక్కులు ఇచ్చి రూ.2లక్షలు అప్పు తీసుకున్నామన్నారు. 2018లో కులదైవమైన త్రిపుర భైరవి దేవత మూర్తి విగ్రహాన్ని తయారు చేయించి ఇంట్లో ప్రతిష్టించి పూజలు చేసామన్నారు. కొంత కాలం తర్వాత మంజూర్ తన అప్పు కోసం అంటూ తనపై కోర్టులో చెక్ బౌన్స్ కేసు వేసి తమ ఇల్లు జప్తు చేశారన్నారు. తాము నగదు చెల్లించిన చెక్కులు మాత్రం ఇవ్వకుండా చెక్ బౌన్స్ కేసును వేశారన్నారు. పోలీసుల సహకారంతో తమ ఇంటిని జప్తు చేయడంతో కట్టుబట్టలతో తాము ఇంటి నుంచి వెళ్లిపోవాల్సి వచ్చిందని




కనీసం విగ్రహాన్ని ఇవ్వమన్నా ఇవ్వలేదన్నారు. ఇటీవల ఈ విగ్రహం వివిఎంఆర్ నగర్‌లో ఓ ఫ్లాట్ క్లీన్ చేస్తుండగా దొరికిందని వార్తా కథనాల్లో వచ్చిందని దీనిని చూసి తాను తయారు చేయించిన విగ్రహం ఇదేనని రూఢీ చేసుకున్నామన్నారు. అక్కడున్న స్థలాలను కబ్జా చేసేందుకే కొంతమంది రాజకీయ నాయకులు ఈ విగ్రహంతో రాజకీయాలు చేస్తున్నారన్నారు. శ్రీకాళహస్తిలో స్వర్ణముఖి రాయితో దీనిని సుమారు లక్ష రూపాయలు దీనిని తయారు చేయించాలని దీనికి సంబంధించి అప్పటి పూజారి కూడా ఉన్నారని తెలియజేశారు. త్రిపుర భైరవి విగ్రహాన్ని తనకు అప్పగించాలని కోరారు. అనంతరం గండికోట శ్రీరామమూర్తి స్వామి మాట్లాడుతూ మల్లిక విజ్ఞప్తి మేరకు ఆళ్లగడ్డలో విగ్రహాన్ని తయారు చేశామని అందుకు సంబంధించిన సాక్ష్యాలన్నీ ఉన్నాయన్నారు. న్యాయం చేయాలని కోరారు.

## ఆదురుపల్లి కూడలిలో వాహనాలు తనిఖీ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని ఆదురుపల్లి కూడలిలో గురువారం ఎస్ఐ తిరుమలరావు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఇది ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదేవిధంగా, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ అనివార్యంగా వాడాలని పేర్కొన్నారు. రహదారులపై నిర్దేశించిన నియమాలను పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనదారులు రోడ్లపై వాహనాలను ఇష్టానుసారం పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని, అందరూ శిస్తుగా నడుచుకోవాలని కోరారు. ప్రజల భద్రతే తమ ముఖ్య లక్ష్యమని,అందుకు సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్సై తిరుమలరావు తెలిపారు. వారి వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భూముల రికార్డుల పరిశీలన



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలం,పెళ్లేరు గ్రామ పంచాయతీలో గురువారం డిప్యూటీ తహసిల్దార్ మస్తానయ్య రీ సర్వే సంబంధించిన భూముల రికార్డులను పరిశీలించారు. గతంలో ఈ పంచాయతీలో రి సర్వే జరగగా సర్వేలో తప్పిదాలు జరిగాయని గ్రామస్తులు కలెక్టర్కి వినతిపత్రం ఇవ్వడంతో రికార్డులను పరిశీలించినట్లు డీటీ తెలిపారు.

## ఇంటర్మీడియట్ ప్రవేశాలు ప్రారంభం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఈనెల 7వ తేదీ నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ కోర్సులలో రెగ్యులర్ గ్రూపులు ఎంపీసీ, బైపిసి, సీఇసీ, హెచ్ ఈసి, ఒకేషనల్ గ్రూప్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ (ఈటి) నందు అడ్మిషన్లు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. రెగ్యులర్ గ్రూపులతోపాటు కాంబినేషన్లో బైపీసీ, ఎంఇసి గ్రూపులు కూడా చదువు కొనుటకు ఈ విద్యాసంవత్సరం నుండి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ తరగతులు ఈనెల ఒకటవ తేదీ నుండి ప్రారంభం అయ్యాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనంతోపాటు టెక్స్ట్ బుక్కులు, నోటు పుస్తకాలు, ల్యాబ్ రికార్డులు, నీట్, జేఈఈ పరీక్షలకు మెటీరియల్ అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కళాశాల లో అడ్మిషన్ల కొరకు కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## 16న మండల సర్వసభ్య సమావేశం : ఎంపీడీఓ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 16వ తేదీన మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో నాగమణి గురువారం తెలియజేశారు. అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుతో పాటు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజాప్రతినిధులు అధికారుల సమక్షంలో ఎంపీడీవో సుగుణ అధ్యక్షతన సమీక్ష నిర్వహిస్తామని ఎంపీడీవో అన్నారు. అందరూ సకాలంలో హాజరై సమావేశానికి సహకారం ఇవ్వాలని ఎంపీడీవో కోరారు.

# అక్రమ గ్రావెల్‌ను ప్రోత్సహిస్తున్న తహసిల్దార్ !


- ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొడుతున్న మండల అధికారులు
- టెండర్ల దారులు గ్రావెల్ తోలుటకు ఎవరు పర్మిషన్ అవసరం లేదన్న తాసిల్దార్
- గ్రావెల్ తోలుతున్న మిషనరీస్ చూసి కూడా పట్టి పట్టునట్లు వ్యవహరించిన విఆర్ఓ

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో మట్టి మాఫియా చెలరేగుతోంది. వారు విదిల్చే కాసుల కు ప్రభుత్వ అధికారులు కక్కుర్తి పడుతున్నారు. దీంతో మట్టిని అక్రమంగా తరలించే అక్రమార్కు లకు బ్రేకులు వేసేవారే కనిపించడం లేదు. సైదాపురంలోని తహసిల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరం నుంచి ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వి తీసుకొని వెళుతున్నా రు. రోడ్డు కాంట్రాక్టర్లు వెంచర్లలో రోడ్లు ఇరువైపులా వేసేందుకు ఈ మట్టి ఉపయోగ పడుతుండడంతో సైదాపురంలో మట్టిని ఎక్కడ పడితే అక్కడ జెసిబి యంత్రాలతో తవ్వి ట్రాక్టర్లతో తరలిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు వీఆర్‌వోలు, వీఆర్ఏలు, గ్రామ కార్యదర్శులు, పోలీసులు గ్రామస్థాయలోనే ఉన్న మట్టి తవ్వకాలు మాత్రం బహిరంగంగా జరుగుతున్నప్పటికీ పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. పై విషయం పై మొదట తహసిల్దార్‌ను వివరణ అడగగా ప్రభుత్వ టెండర్లు పాడుకున్న వ్యక్తులకు మట్టి ఎక్కడి నుంచైనా తోలుకోవచ్చని వారికి ఎటువంటి పర్మిషన్ అవసరం లేదని కాంట్రాక్టు దారుడు ఎవరిని అడగవలసిన అవసరం లేదని మండల తాసిల్దార్ తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్‌ను వివరన్నా అడగగా కాంట్రాక్టర్ దారులు నా దగ్గరకు వచ్చి మేడం మేము తహసిల్దార్ పర్మిషన్ తీసుకొని చేస్తున్నామని డీటీకి తెలియజేయడం జరిగిందని తెలిపారు. తదుపరి డిప్యూటీ తహసిల్దార్ ఏమి చేయలేక తహసిల్దార్ పర్మిషన్ ఇస్తే నాదేముందిలే అయ్యా అని తెలపడం జరిగిందని తెలియజేశారు. అర్ధరాత్రి



దేవరతిప్పపై జెసిబి మిషన్లను పనిచేస్తున్నాయని తెలుసుకొని అడ్డుకొని జెసిబిలపై పోలీస్ స్టేషన్‌కి తరలించి వాటిపై కేసులో నమోదు చేయడం జరిగింది. కానీ అదే దేవర్తిప్ప కింద భాగంలో అక్రమ గ్రావెల్ జరుగుతున్నప్పటికీ సైదాపురం వీఆర్వో చూస్తూ వెళ్లడంపై గ్రామ ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు. దరిదాపు రెండు కిలోమీటర్ల మేర రోడ్డుకి ఇరువైపులా గ్రావెల్ను దాదాపు పది లక్షల వరకు ఉన్నటువంటి పనిని మండల అధికారుల అండదండలతో ప్రభుత్వ ఖజానాకు పోవాల్సిన సొమ్మును గండి కొడుతున్నారని ఫిర్యాదులు వస్తే. అక్రమార్కులకు ప్రభుత్వ సిబ్బంది కూడా ఇచ్చిన కాడికి పుచ్చుకొని తమకెందుకులే అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు. ఇదే అదునుగా మట్టి మాఫియా రెచ్చిపోయి విచ్చలవిడిగా దేవర తిప్పకు 144 నిబంధనలు ఉన్నప్పటికీ, కొండ తిప్పల్లో మట్టిని అక్రమంగా తవ్వుతూ కుంటూ కాంట్రాక్టర్లకు మండల అధికారుల కుమ్మక్కైన వైనం కనిపిస్తుందని ప్రజలు విస్మరించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి దేవర తిప్పపై 144 నిబంధన ఉన్నప్పటికీ అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్న వారి పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## గిరిజన కాలనీలు సందర్శించిన అదాని ఫౌండేషన్ బృందం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పైనం పురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి దేవర దిబ్బ, చిన్న గిరిజన సంఘం కాలనీలను అదాని ఫౌండేషన్ బృందం గురువారం సాయంత్రం సందర్శించింది. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గిరిజన కాలనీలకు ఫౌండేషన్ ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించే ప్రక్రియలో కాలనీలను బృందం సందర్శించింది. ఈ సందర్భంగా స్థానిక అధికార పార్టీ నాయకులతో అదాని ఫౌండేషన్ బృందం అధికారులు మాట్లాడారు. అదేవిధంగా ప్రతి వీధిలో తిరిగి మౌలిక సదుపాయాలు విషయం పైన అవగాహనకు వచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెడకాల కాంతారావు, సర్పంచ్ విజయ్ కుమార్, నాయకులు శోభన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జలదంకి పిహెచ్‌సిలో అందని వైద్య సేవలు




**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందే వైద్యం సక్రమంగా అందడం లేదని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డే శ్రీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక బిజెపి కార్యాలయంలో అయినా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు 24 గంటలు అందేలా ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు ఇద్దరు డాక్టర్లను నియమించడం జరిగిందన్నారు. జలదంకి ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లో గత నాలుగు సంవత్సరాల నుండి ఇద్దరు డాక్టర్లు ఉన్నారన్నారు. వచ్చిన మొదట్లో ఉండటంతో ఇద్దరు డాక్టర్లు ఉండడంతో వైద్య సేవలు ప్రజలకు బాగా అందుతాయని అనుకున్నామన్నారు. అయితే రాను రాను వైద్య సేవలు మరుగున పడిపోయే దిశగా జరుగుతున్నాయన్నారు. గతంలో కూడా డాక్టర్స్ మీద అలిగేషన్ వచ్చిన సందర్భంలో తాను పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగిందన్నారు. అయితే డాక్టర్లు నాకు ఏమి తెలియకుండా మాట్లాడుతున్నానని నామీద చర్యలుతీసుకోవాలని కోరినట్లు తెలిపారు. వారికి ఈ సందర్భంగా తెలిపేది ఏమిటి అంటే గత నాలుగు సంవత్సరాల నుంచి రికార్డులు పరిశీలిస్తే ఒకసారి అర్థమవుతుంది అన్నారు. ఇద్దరు డాక్టర్లు ఉండి షిఫ్టులు వారీగా ఎందుకు పని చేయడం లేదో మీరు ప్రజలకు తెలియజేయాల్సిందని అన్నారు. అలాగే ఈ పిహెచ్సిలోకంటే బయట ఆర్ఎంపీ డాక్టర్స్ వద్ద ఓపి ఇందుకు ఎక్కువ ఎందుకు ఉందో సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. గత నాలుగున్నర ఏళ్ల పైగా ఈపీహెచ్సీలో ఇద్దరు డాక్టర్లు ఉన్నా కాన్పులు 57 మాత్రమే జరిగాయని వారు తెలుపుతున్నారు. ఎంతమంది ఇంట్లో కానుపు జరిగితే వారిని హాస్పిటల్లోకి తీసుకొని వచ్చి ఫోటోలు తీయించి అది వారి ఖాతాలో వేసుకోవడం జరిగిందన్నారు. అలాగే హాస్పిటల్ డెవలప్మెంట్ విషయంలో కూడా మోసాలు జరిగాయి అన్నారు. ఓపి రిజిస్టర్ ప్రింటింగ్ కు అక్షరాల 7600 పైగా ఖర్చు చేసినట్లు చూపించారన్నారు. అంతేకాక గతంలో నాడు నేడు కింద హాస్పిటల్ ను సుందరంగా తీర్చిదిద్దారు అయితే గత సంవత్సరం డోర్ రిపేర్ అంటూ 5,250 ఖర్చు చేసినట్లు చూపించారని ఈ నగదు ఏ కార్పెంటర్కు ఇచ్చారో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈపీహెచ్సీలో సంవత్సరం పైగా ల్యాబ్ టెక్నీషియల్ లేకుండా మీరు ప్రజలకు రక్త పరీక్షలు ఎలా చేస్తున్నారో కూడా తెలియాల్సి ఉందన్నారు. అలాగే పాత ల్యాబ్ టెక్నీషియల్ రసూల్‌కు దాదాపు 18 నెలలకు జీతం రాకుండా డాక్టర్ మొండి వైఖరి ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఒక ప్రభుత్వ ఉద్యోగికి జీతం రాకపోతే ఆ కుటుంబ పరిస్థితి ఏదో ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు. అతనికి జీతం ఎందుకు పెట్టడం లేదు అర్థం కావడం లేదని ఆ ఫ్యామిలీకి ఏమైనా జరిగితే డాక్టర్ బాధ్యత వహించాల్సి వస్తుందని తెలియచెప్పారు. వైద్య సేవలు పూర్తిగా క్వాలిటీ లేకుండా తగ్గిపోయిన విషయం నిజం అన్నారు. దీన్ని మళ్ళీ రిక్వెస్ట్ చేసి చెబుతున్నానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కలెక్టర్ పర్యవేక్షణలో పరిశీలిద్దామని ఆయన అన్నారు. అలాగే హాస్పిటల్ చైర్మన్ మాటకు విలువ లేకుండా పోయిందన్నారు. ఈపీఎస్సీ సంబంధించిన నివేదికలన్నిటిని పై అధికారులకు త్వరలో సమర్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే 2023 డిసెంబర్లో మిచ్చాను తుఫాను వచ్చిందన్నారు. తుఫాన్ సమయంలో జలదంకిలో గిరిజనులకు 96 మంది గిరిజనులకు ఇబ్బంది పడుతున్నట్లు గమనించి వారిని రిలీఫ్ క్యాంపుకు తీసుకువచ్చి భోజనం మరియు వసతులు కల్పించినట్లు తెలిపారు. అయితే రెవెన్యూ శాఖవారు 96 మందికి భోజనం ఏర్పాటు చేసినందుకు 32,600, పాలకు 2000 రూపాయలు అని రికార్డులు చూపారన్నారు. ఆర్ రిలీఫ్ క్యాంప్ లో ఉన్న గిరిజనులకు ఉదయం అల్పాహారం, రాత్రి భోజనం ఖర్చు తానే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే టిడిపి మండల కన్వీనర్ మధు రెడ్డి వారికి దుప్పట్లు కూడా అందజేసినట్లు తెలిపారు. రెండవ రోజు వారు ఉదయం పంగులు ఏర్పాటు చేశారు. రాత్రికి అల్పాహారం భోజనం ఖర్చు కూడా తానే భరించి నట్లు తెలిపారు. ఈ ఖర్చులో వారికి సగానికి సగం ఖర్చు చేయలేదని వాస్తవం అని అన్నారు. ప్రభుత్వ సొమ్మును తప్పుడు లెక్కలు సృష్టించి పేద ప్రజల కు అందకుండా రెవిన్యూ డిపార్ట్మెంట్ చేయడం చాలా అన్యాయం అన్నారు. దీని మీద కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. అలాగే జలదంకిలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో ప్రతి గ్రామంలో సిసి రోడ్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా గమల్లపాలెం గ్రామంలో రోడ్ల కోసం ఎన్నో పోరాటాలు చేసామన్నారు అయితే ఇప్పుడు ఎమ్మెల్యే చొరవతో ఆ గ్రామంలో 35 లక్షల ఖర్చుతో సిసి రోడ్లు వేయడం జరిగిందన్నారు. అలాగే జలదంకి నుంచి గమల్ల పాలెం కనెక్టివిటీ రోడ్డును కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. పేద ప్రజలకు అందే సేవలో మోసాలకు పాల్పడిన ఏ ప్రభుత్వం ఉద్యోగులైన సహించేది లేదని పేద ప్రజల అభ్యున్నతి కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన్ని సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ముడి కిషోర్ రెడ్డి,, బిజెపి ప్రధాన కార్యదర్శి రాకేష్ రెడ్డి, బిజెపి మండల కార్యదర్శి కమతం బాల కోటయ్య, బిజెపి కార్యవర్గ సభ్యులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్‌కు ఘన నివాళి




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం స్థానిక ట్రంకు రోడ్డు శివాజీ సెంటర్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ 345 వర్ధంతి సందర్భంగా గురువారం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ వివిధ మోర్చాల కన్వీనర్ పి.సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో పలువురు శివాజీ మహారాజ్ అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. భరతమాత ముద్దుబిడ్డ జాతి ఐక్యత కోసం పోరాడిన త్యాగధనుడు శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు. ఔరంగజేబ్ ను ధైర్యంగా ఎదుర్కొని భారతీయ మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపిన వ్యక్తి శివాజీ మహారాజ్ అని అన్నారు. నేటి యువత పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ నగర నాయకులు పిట్టి సత్య నాగేశ్వరరావు మాట్లాడుతూ.. చరిత్రలోని శివాజీ మహారాజ్ పోరాటాలను భారత జాతి ఎన్నటికీ స్మరించుకుంటుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వి.హర్షవర్ధన్, కె.వి సుబ్రమణ్యం, బిఎస్ రంగరాజన్, నూకల బాలసుబ్రమణ్యం, శ్రీహరిఆచారి, మరాఠా మిత్ర మండలి నాయకులు ప్రకాష్ జగదేలే, బాజీరావు, పురోహిత్ కపూర్, నాటకరాణి జయచంద్ర పలువురు అభిమానులు పాల్గొని నివాళు లర్పించారు.

## రీ సర్వే పై అవగాహన సదస్సు




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం ఊటుకూరు గ్రామంలో గురువారం తహసిల్దార్ ఎస్కే హమీద్ అధ్యక్షతన రీసర్వేపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ఈ సదస్సు సందర్భంగా రైతులతో అవగాహన ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. రీ సర్వేకు రైతులు ఏఏ పత్రాలు అందజేయాల్సింది వాటి వివరాలు తదితరు అంశాలను గురించి వివరించారు గ్రామంలో మొత్తం ప్రభుత్వ ప్రైవేటు వ్యక్తుల గ్రామస్తులకు సంబంధించిన భూమి సుమారు 7000 ఎకరాలు ఉందని తెలిపారు గ్రామాన్ని 28 బ్లాగులుగా విడగొట్టి సర్వే చేస్తామన్నారు ముందుగా గ్రామ సరిహద్దులు ప్రభుత్వ భూమి సరిహద్దులు పట్టా భూములను సర్వే చేస్తామని తెలిపారు రైతులు ఈ విషయాలను అవగాహన చేసుకుని సర్వే సమయానికి సహకరించి సర్వే విజయవంతం అయ్యేందుకు కృషి చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కే.రమణయ్య, మండల సర్వేయర్ బి.రవికుమార్ గ్రామ సర్వే గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన చల్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని లెక్కల వారి పాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను తెలుగుదేశం జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు యాదవ్ పరిశీలించారు. ఉపాధి కూలీలు పనులు చేసే తీరు పని విధానాన్ని గమనించారు. కూలీలకు నిర్దేశించిన పని కొలతల ప్రకారం చేయాలని అప్పుడే 300 రూపాయల కూలీ గిట్టుబాటు అవుతుందని తెలిపారు. పనులు సక్రమంగా చేసుకుని గిట్టుబాటు కూలీలు పొంది తమ జీవనాన్నీ పెంపొందించుకోవాలన్నారు. కూలీల మాస్టరు హాజరు పట్టిలను పరిశీలించారు. కూలీల హాజరులో ఎలాంటి లోపాలు లేకుండా సక్రమంగా ఉండాలని క్షేత్ర సహాయకునికి సూచించారు. కార్యక్రమంలో ఆయన వెంట మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి దిద్దిగుంట శ్రీనివాసులురెడ్డి తదితరులున్నారు.

## 19 డివిజన్‌లో పారిశుద్ధ్య పనులను పరిశీలన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 19వ డివిజన్ ప్రాంతంలో గురువారం పర్యటించారు. స్థానిక డివిజనులో అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత పనులను, సిల్ట్ తొలగింపు పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. డివిజన్ వ్యాప్తంగా దోమల నిర్మూలన పనులను చేపట్టాలని డ్రైన్ కాలువల్లో ఆయిల్ బాల్స్, మందు పిచికారి, ఫాగింగ్ తదితర పనులను క్రమం తప్పకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సమీపంలో రోడ్డుపై భవన నిర్మాణ సామాగ్రి వ్యర్థాలను గమనించిన డాక్టర్ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులకు తెలియజేసి వారి సహాయంతో మార్గం క్లియర్ చేయించాలని శానిటేషన్ సిబ్బందిని సూచించారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా కుట్టు శిక్షణ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలంలోని మహిళా ప్రాంగణంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టుశిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. మహిళలకు కుట్టు శిక్షణ అనంతరం రూ.6 స్టైఫండ్‌తోపాటు ఉచితంగా మిషన్‌ను అందించనున్నారు. కుట్టు శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన సౌకర్యాల కల్పనకు రూ.5.91 లక్షలు కేటాయించారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# క్రమం తప్పకుండా ఫించన్లు పంపిణీ : తుమ్మల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రతినెలమొదటి రోజునే వృద్ధులు, వికలాంగులు, కళాకారులు, వితంతువులు, దీర్ఘకాలవ్యాధిగ్రస్థులు తదితరులందరికీ వారి ఇళ్ళవద్దకే సచివాలయ సిబ్బంది వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేస్తుందని, ఆరోజు మిగిలిన కొద్దిమందికి 2, 3తేదీల్లో పంపిణీ జరుగుతుందని, తమ కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి, పెన్షనర్లపట్ల ఉన్న అభిమానం, ఆదరణకు నిలువెత్తు సాక్ష్యమని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు, మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మెన్ తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రాత కాలంనుండే ఆయన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడంతోపాటు మిగతా రెండు రోజులు పెన్షన్ల పంపిణీని పర్యవేక్షించారు. తొలిరోజు సచివాలయ సిబ్బందితోపాటు ఆయన ఇంటింటికెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో 200రూపాయల పెన్షన్‌ను 2వేలరూపాయలకు పెంచారని, గత ప్రభుత్వం ఐదేళ్ళపాటు 250వంతున 3వేల రూపాయలకు పెంచగా చంద్రబాబు నాయుడు పదవిచేపట్టగానే నాలుగువేలకు పెంచడంతోపాటు మూడునెలల అరియర్స్‌ను కూడా కలిపి ఇళ్ళవద్దనే పంపిణీ చేయించారని పేర్కొన్నారు. నెల మొదటి రోజు సెలవుదినమైతే ముందురోజే పెన్షన్ పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. అన్నివర్గాల సంక్షేమం, అన్నిప్రాంతాల అభివృద్ధితో పాటు అందరికీ ప్రతినెలా 1వ తేదీనాడే పెన్షన్‌లను పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయానుసారం, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో తామంతా పెన్షనర్ల ఇళ్ళవద్ద పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నామని చంద్రారెడ్డి పేర్కొన్నారు. కాగా మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఆయా వార్డుల తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా సాధనకు రాజకీయాలకతీతంగా ఉద్యమించాలి

### జిల్లాసాధన సమితి నాయకులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లాలో అన్నిరంగాల్లో వెనుకబడి అనాదిగా వివక్షకు గురవుతున్న ఉదయగిరి నియోజక వర్గాన్ని జిల్లాగా సాధించుకునేందుకు రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు ఉద్యమించాలని జిల్లాసాధన సమితి అధ్యక్షులు డాక్టర్ కె.వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆయన గురువారం సాధనసమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈప్రాంతం ఎన్నో ఏళ్లుగా పూర్తి విపక్షకు గురవుతూ నేటికి సరైన తాగు, సాగు నీరులేక పోవడంతో ఈప్రాంతంలో వలసలు ఎక్కువవడంతో పల్లెప్రాంతాలు బోసిపోయి దర్శనమిస్తున్నాయన్నారు. సాగునీటి వసతి లేకపోవడంతో ఉన్న వ్యవసాయ పొలాలు బీడు భూములుగా దర్శనమిస్తున్నాయన్నారు. ఈప్రాంత ప్రజా ప్రతినిధులుజిల్లా సాధనకు చేయూత నివ్వడంతోపాటు, అసెంబ్లీ తమ గళాన్ని వినిపించాలన్నారు. ప్రత్యేక జిల్లాసాధన తోపాటు, సాగు, తాగునీటి జలాలను సాధించుకుంటే ఈప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాల్లోని 21మండలాలను కలుపుకుని ఉదయగిరిని జిల్లా కేంద్రంగా ఏర్పాటుచేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈసమావేశంలో సాధన సమితి సభ్యులు దస్తగిరి అహమ్మద్, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పార్వతమ్మ దొరువు ఆక్రమణ ఫిర్యాదుపై రెవెన్యూ కోర్టు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరు పేట మండలంలోని సోమరాజుపల్లి రెవెన్యూ పంచాయతీకి సంబంధించి నరసాపురం గ్రామంలోని పార్వతమ్మ దొరువు ఆక్రమణకు గురైందన్న ఫిర్యాదుకు సంబంధించి గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ రెవెన్యూ కోర్టు నిర్వహించారు. గ్రామస్తులను మరియు దొరువు పట్టా భూమిగా ఉండడంవల్ల సంబంధించిన వారందరికీ నోటీసులు జరీ చేసి ఇరు వర్గాలను పిలిపించి సంబంధిత ఆధారాలు స్వీకరించి గతంలో ఆ భూమి ఎవరికి క్రయవిక్రయాలు విక్రయాల విషయంలోఆరా తీయడం జరిగిందన్నారు.ఎకరా ఉన్న దొరువు కేవలం 32 సెంట్లుగా దొరువు మీదిలిందని గ్రామస్తుల ఫిర్యాదుల మేరకు విచారించి గురువారం తొలి వాయిదా వేయడం జరిగిందని తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ తెలియజేశారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ వర్ధంతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి పట్టణ బీజేపీ కార్యాలయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 345వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి, పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ.. భరత జాతి ముద్దుబిడ్డ.. వీరత్వం, పరాక్రమానికి ప్రతీకగా భావించే ఛత్రపతి శివాజీ మహారాజా 345వ వర్ధంతిని గురువారం దేశమంతా ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలోనే గొప్ప యోధుడని, సువర్ణాక్షరాల తో లిఖించబడిన పేర్లలో ఛత్రపతి శివాజీ పేరుకు ఎంతో ప్రత్యేకత ఉంది. ఆయన పేరు వింటేనే హిందూ మతం ఉత్సాహంతో ఉప్పొంగిపోతుందని కోలా ఆనంద్ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, కుప్పు ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, బాగీర్తి వెంకటేష్, టి.నరేష్, కునాటి నాగరాజు, సొట్ట సుకుమార్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, మద్దు వాసు యాదవ్, కోనేటి అయ్యప్ప, అమర్నాథ్, భరత్ కుమార్ నాయుడు, సజ్జ హరీష్, శ్రీపురం సుధాకర్, పుచ్చకాయలు రమేష్, చొక్కాని రవిచంద్ర, కటికం చెందు, నరేష్ రాయల్, సింగమాల గిరిధర్ సాయి, శ్రీకర్ నాయుడు, కయ్యూరు తులసీ, వెంగళతూరు నాని, చైతన్య, సిద్ధు, టి.రాజా, పవన్, అనిల్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పార్థసారథి, సోమిరెడ్డి రాక..



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పంచాయతీ పరిధిలో చిట్టేపల్లి తిప్ప వద్ద నున్న ఇళ్ల నిర్మాణాలను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డితో కలిసి శుక్రవారం మధ్యాహ్నం 11 గంటలకు పరిశీలిస్తారని మండల టిడిపి అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు తెలిపారు. మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీహరిని పరామర్శించిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి గ్రామం ఎస్టి కాలనీవాసులు రాజగిరి శ్రీహరి లివర్ వ్యాధితో బాధపడుతూ నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు వైద్యశాలకు వెళ్లి అతని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యాన్ని భరోసాని కల్పించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లతో మాట్లాడి త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రేపు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించబడుతుందని ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన జరిగే సమావేశంలో ఆయా శాఖ సంబంధించిన అభివృద్ధి పనుల సమీక్ష ఉంటుందని తెలిపారు. అధ్యక్షుని అనుమతి మేరకు ఇతర అంశాలపై సమీక్ష ఉంటుందన్నారు. కావున ఈ సమావేశానికి జడ్పిటిసి సభ్యులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తమ తమ ప్రగతి నివేదికలతో హాజరుకావాలని ఆయన కోరారు.

## వాహనాలు తనిఖీ : ఆర్టీఓ రాములు



**కలువాయి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని కలువాయిలో ఆత్మకూరు ఆర్టీవో రాములు వాహన తనిఖీ నిర్వహించారు. ఈ తనికిలో సరియైన పత్రాలు లేని వాహనాలకు చలనాలు వేశారు. అలాగే గతవారం ప్రమాదం జరిగిన ట్రాక్టర్ వాహనాన్ని పరిశీలించారు. పట్టుకున్న వాహనాలకు 50వేల వరకు జరిమానా విధించినట్లు తెలిపారు. వాహన దారులు హెల్మెట్ ధరించాలని, కారు చోదకులు తప్పనిసరిగా సీట్ బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలని, వాహనాలు నడిపే అప్పుడు మద్యం తాగి నడపరాదని, వాహనాల పత్రాలను సరిగ్గా ఉంచుకోవాలి సూచించారు.

## నీటి కుంటల నిర్మాణంపై శిక్షణ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** మండల ఉపాధి హామీ సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో (ఫారం ఫండ్స్) నీటి కుంటల నిర్మాణాలపై గురువారం ఎంపీడీవో బాలాజి, ఉపాధి హామీ ఏపిఓ మురుగేషన్, జూనియర్ ఇంజనీర్ సుబ్రమణ్యం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో రైతులకు ఉపయోగపడే విధంగా నాణ్యమైన పనులను గుర్తించి ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పనులను నిర్వహించాలని ఎంపిడిఓ సూచించారు. శిక్షణా కార్యక్రమంలో ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# బాట కోసం తల్లి కొడుకుల పైబెదిరింపులు

## ప్రాణహాని ఉందని తల్లి కొడుకుల ఆందోళన



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** చేపలగుంటలకు చికెన్ వ్యర్థాలను తరలించేందుకు దారి కావాలని తల్లి కొడుకులను బెదిరిస్తున్న ఘటన మండలంలోని జొన్నవాడ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు తెలియజేసిన వివరాలు మేరకు నెల్లూరు నగరానికి చెందిన మారుతి కళ్యాణ్ అనే వ్యక్తి జొన్నవాడ గ్రామంలో గతంలో స్థానికుల నుంచి భూమిని కొనుగోలు చేశారు. ఆ భూములు వ్యవసాయానికి సంబంధించినవి కావడంతో కేవలం గట్ల మీదే రైతులు నడిచి పొలాలకు వెళ్లేవారని తెలిపారు. అయితే ప్రస్తుతం భూమిని కొనుగోలు చేసిన కళ్యాణ్ ఆ పొలాల్లో చేపల గుంతలను సాగు చేశారని,ఈ చేపలగుంటలకు చికెన్ వ్యర్థాలను తీసుకెళ్లేందుకు బాటకావాలని గత కొంతకాలంగా తల్లి కొడుకులను (వారిని) బెదిరింపులకు గురి చేస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమతోపాటుతమ పక్కనే ఉన్న మధును కూడా చేపలు సాగు చేస్తున్న మారుతి కళ్యాణ్ తన పొలంలోకి చికెన్ వ్యర్థాల వాహనాలకుదారి ఇవ్వమని లేకుంటే తన మీ ఇరువురిని రౌడీలతో కొట్టిస్తానని నిత్యం బెదిరిస్తూ ఉండేవారని తెలిపారు. మారుతి కళ్యాణ్ వల్ల తనకు తన తల్లికి ప్రాణహాని ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పోలీసుల సహకారంతో మమ్మల్ని రక్షించాలంటూ తల్లి కొడుకులు వేడుకున్నారు. 32 ఎకరాల ప్రభుత్వ భూములలో అక్కడ 32 మంది రైతుల ఉండగా అందరితో కళ్యాణ్ దురుసుగా ప్రవర్తిస్తున్నారని, ప్రవర్తన సరిగా లేదని, చేపలగుంటల సాగు వల్ల చుట్టుపక్కల ఉన్న రైతులందరూ ఇబ్బందులకు గురవుతున్నారని, చేపలగుంటల సాగును అధికారులు వెంటనే నిలిపివేయాలని సిపిఎం పార్టీ తరఫున తంబి రమణయ్య డిమాండ్ చేశారు. చికెన్ వ్యర్థాలు కళ్యాణ్ గుంటలకు తరలించే క్రమంలో దుర్వాసన భరించలేకపోతున్నామని వెంటనే సంబంధిత అధికారులు వాహనాలను అడ్డుకోవాలని అక్కడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తప్పుడు కేసులు బనాయిస్తున్నాడు :** నెల్లూరు నగర వాసి కళ్యాణ్ బుధవారం రోజున విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నా పొలాన్ని అతనికి అమ్మినట్టుగా, అతని పొలానికి నేను దారి ఇవ్వకుండా నేను దౌర్జన్యానికి పాల్పడినట్లు నాపై అసత్య ప్రచారాలు చేయడం మంచిది కాదని జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య హితవు పలికారు. అంతేకాకుండా కళ్యాణ్ అనే వ్యక్తి తన చేపలగుంట సాగుకు బాట ఇవ్వలేదని ఎందుకు కారణం సర్పంచ్ అని అసత్య ప్రచారం చేస్తున్నాడని ఇది ఎంతవరకు సత్యం కాదని తెలిపారు. అంతేకాకుండా తనపై తప్పుడు కేసులు కూడా బనాయించాడని పోలీసుల విచారణలో అవి తప్పుడు కేసులుగాగుర్తించడం జరిగిందని తెలిపారు. కేవలం కళ్యాణ్ తాను చేస్తున్న చేపలగుంటకు చికెన్ వేద్దాలను తీసుకెళ్ళేందుకు మాత్రమే బాట కావాలని కోరుతున్నాడని ఈ విషయంలో అధికారులు చొరవ తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మృతుల కుటుంబాలకు కంచి ట్రస్ట్ ఆర్థికసాయం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన రెండు కుటుంబాల వారికి 10వేల రూపాయలవంతున 20వేల రూపాయలను శ్రీ సాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి అనుచరులు, ట్రస్ట్ సభ్యులు గురువారం అందజేశారు. నిత్యాన్నదాతగా, అనేక సామాజికసేవాకార్యక్రమాల ప్రదాతగా ఉన్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేళ్ళక్రితం నిత్యాన్నదానాన్ని ప్రారంభించి అందుకుగాను దాదాపు 65లక్షల రూపాయలతో అధునాతన భవనాన్ని కూడా నిర్మించి రోజుకు ఆరేడు వందలమందికి అన్నదానం అన్ని రకాల కూరలతో అత్యంత రుచికరంగా అందిస్తున్నాన్న విషయం తెల్సిందే. దాంతోపాటు ఆత్మకూరు పట్టణవాసుల ప్రయోజనార్థం ఒక శవయాత్రారథాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేశారు. ఐదు శవశీతలపేటికలను కూడా తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి మట్టిఖర్చుల కోసం తమవంతుగా ట్రస్ట్ ద్వారా 10వేలరూపాయల వంతున ఆర్థిక సాయమందిస్తున్నారు. టెన్త్‌లో ప్రతిభచూపి అధికమార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు, 15వేలు, 10వేలరూపాయల వంతున ప్రోత్సాహక నగదుపారితోషికాలను అందజేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానిస్తున్నారు. నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వేచి ఉండే ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలివద్ద త్రాగునీరు లేక అందరూ అలమటిస్తుండగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి సత్వరమే స్పందించి నిత్యంత వేలాదిమంది ప్రయాణీకులకు శీతల త్రాగునీటిని అందిస్తున్నారు. ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 11వవార్డుకు చెందిన గుర్రం ప్రమీల, 18వ వార్డుకు చెందిన ఈగా కళ్యాణ్ కుటుంబాలను వారు పరామర్శించి ఆయా కుటుంబాలకు 10వేల రూపాయలవంతున 20వేలరూపాయలను అందజేశారు. ఆయా కుటుంబాలకు తాను అండగా ఉంటానని కూడా కంచి తరపున భరోసా ఇచ్చారు. మృతిచెందిన అనేక పేదకుటుంబాల వారికి కంచి అందజేస్తున్న ఆర్థికసాయం ఎంతో వెసులుబాటుగా ఉంది. ఆయన దయార్థ్ర హృదయానికి అందరూ శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇన్ని రకాలుగా సామాజికసేవలందిస్తున్న కంచి సేవలను సర్వత్రా కొనియాడుతూ ఆయనకు దైవబలం పెరగాలని, ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. సాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, అచ్చోలు నారశింమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొండాను అభినందించిన వైసీపీ నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వైసిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కొండా వెంకటేశ్వర్లును ఆపార్టీ నాయకులు పలువురు అభినందించారు. వైసిపి నాయకులు తోడేటి మణి, గడ్డం దిలీప్‌కుమార్ తదితరులు వెంకటేశ్వర్లును శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఆయనకు స్వీట్ తినిపించి పార్టీ బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధతో కృషిచేయాలని, ఎస్సీ విభాగాన్ని మరింతగా పటిష్టం చేయాలని, దళితుల అభ్యున్నతికి కృషిచేయాలని వారు కోరారు.

## డిపోను తనిఖీచేసిన ఈడీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఆర్టీసీ డిపోను గురువారం ప్రజారవాణా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.నాగేంద్ర ప్రసాద్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన డిపోలోని అన్నీ విభాగాలను పరిశీలించి కార్మికులు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ ఈప్రాంతంలో ప్రయాణికులకు సరిపడా సర్వీసులు ఉన్నాయాలేదా, సిబ్బంది పనితీరు బస్సు సర్వీసుల మెయింటెన్స్, సిబ్బంది బస్ సర్వీసుల్లో ప్రయాణికుల పట్ల గౌరవంగా వ్యవహ రించి, ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. రోడ్లపై వున్న ప్రయాణికులను వదలి వేయకుండా ఎక్కించుకునివారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. డిపోకు ఇటీవల ఎక్స్‌ప్రేస్, సూపర్ లగ్జిరి సర్వీసులను కేటాయించడం జరిగిందన్నారు. ఉదయగిరి నుండి సీతారాంపురం మీదుగా విజయ వాడకు కొత్తసర్వీసు నడుపుతున్నామన్నారు. త్వరలో కర్నూలుకు కొత్త సర్వీసు నడిపే యోచనలో వున్నామన్నారు. నడుపుతున్న సర్వీసులుకూడా సమయపాలన పాటించాలన్నారు. గ్యారేజ్ సిబ్బంది బస్ సర్వీసుల నిర్వాహణ బాగుండేలా చూడాలన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. ఈకార్య క్రమంలో డిప్యూటి సీఎంఈ శ్రీనివాసులరెడ్డి, డీఎం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పీరయ్య సంతాప సభలో కావలి ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలొ గురువారం ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ, నీరు చెట్టు విభాగాల సభ్యులు వీరంకి గురుమూర్తి, సుభాషిని, ఆళ్ల గోపాలకృష్ణ, శ్రీధర్, రాజా నేతృత్వంలో జరిగిన ఎంజీఎన్‌ఆర్‌జీఏ విభాగం సభ్యుడు పీరయ్య సంతాప సభలో పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర, మాజీ శాసన మండలి సభ్యులు అశోక్ బాబు లతో కలిసి కావలి శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ప్రజల భద్రత కోసం అమ్మ ట్రస్ట్ ఆర్థికసాయం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కుడితిపాలెం గ్రామంలో ప్రజల భద్రత కోసం ఇందుకూరుపేట ఎస్ఐ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దొడ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ.. అమ్మ చారిటి చెప్పిన విదంగా చారిటి తరుపున రూ.10వేలు అదించడం జరిగిందని తెలిపారు. ఒక సంవత్సరం లోపల కుడితిపాలెంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పాము, చెప్పిన విదంగా కుడితిపాలెంలో సీసీ కెమెరాలకి ఆర్థిక సాయం అందించామన్నారు. అమ్మ ట్రస్ట్ ద్వారా ఇంకా అనేక మంచి కార్యక్రమంలు జరుపుతామని ఈ సందర్భంగా దొడ్ల మల్లికార్జున్ తెలియజేశారు.

# సంక్షేమానికి న్యాయం.. ఎమ్మెల్యే సోమిరెడ్డి

● మళ్లీ జనాలకు చేరుతున్న సంక్షేమ ఫలాలు ● టీడీపీ కూటమి ప్రభుత్వంలో వేగం పెంచుకున్న పథకాలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వైసీపీ పాలనలో మూలనపడ్డ సంక్షేమ పథకాలు తిరిగి వెలుగు చూస్తున్నాయి. ఐటీడీఏ ఆధ్వర్యంలో 42 మంది గిరిజన మత్స్యకారులకు సైకిళ్లు, చేపల వలలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, 'ఇవి 2019-20లోనే లబ్ధిదారులకు అందాల్సినవి. కానీ వైసీపీ ఐదేళ్లు పట్టిచూడకుండా వదిలేసింది. ఇప్పుడా అన్యాయం సరిదిద్దుతున్నాం!" అంటూ గట్టిగా వ్యాఖ్యానించారు. ఒక్కో యూనిట్ రూ.10వేలు విలువ కలిగి ఉండగా, లబ్ధిదారుడు కేవలం రూ.1,000 మాత్రమే చెల్లించాలి. గిరిజన మత్స్యకారుల ఆర్థిక స్వావలంబనకు ఇది మద్దతుగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాటు ఆగిపోయిన పథకాలను మళ్లీ ట్రాక్‌లోకి తెచ్చామని అధికార ప్రతినిధులు ప్రకటించారు. జిల్లాలో 38 భవిత కేంద్రాల్లో 734 మంది చిన్నారులు తలదాచుకుంటున్నారు. వినికిడి సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్లు పంపిణీ చేసి, వారికి కొత్త ఆశ అందించారు. సేవలందిస్తున్న 72 మంది ఆయాల కృషిని సైతం అభినందించారు. వైసీపీ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం పాలైన స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. బీసీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థలాన్ని మంజూరు చేసి, భవన నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని ప్రకటించారు. జగన్ రెడ్డి హయాంలో సంక్షేమ పథకాలు నిర్లక్ష్యం పాలయ్యాయని, టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. 'గత ఐదేళ్లలో అభివృద్ధి లేదు, బటన్ నొక్కి ఆర్థిక వ్యవస్థను దిగజార్చేశారు. కానీ మేము పాలనను తిరిగి గాడిలో పెడతామని స్పష్టం చేశారు.

# సీఎం ఆదేశించిన సోమశిల ఆప్రాన్ పనులు ఆగిపోయాయి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మూడు నెలల్లో పూర్తి చేయాల్సిన దెబ్బతిన్న ఆప్రాన్ పనులకు తక్షణమే నిధులు విడుదల చేయాలని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ సోమశిల ఎస్సీ బివి రమణ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సోమశిల డ్యామ్ సందర్శించి జూలై చివరి లోగా దెబ్బతిన్న డాం పనులను పూర్తి చేయలని ఆదేశించారు. ఆ పనులు చేపట్టిన కాంట్రాక్టర్కు 17కోట్ల రూపాయలు బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో పనులు నిలిపి వేశారు. జూలై చివరి నుండి రుతుపవనాల ప్రభావంతో డ్యాం నుండి భారీగా నీటి విడుదల జరుగునున్నందున ఆప్రాన్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని ప్రాజెక్ట్ ఎస్సీ బివి రమణారెడ్డికి మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బడ్జెట్లో సోమశిలకు స్వల్ప నిధులు కేటాయించారు. డ్యాం గేట్లు రోప్పుల మరమ్మత్తులు తోబాటు సాంకేతిక సిబ్బందిని పలువురిని నియమించాల్సి ఉంది. అందుకుగాను ప్రత్యేక నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి రమేష్ విజ్ఞప్తి చేశారు.

## నేడు మంత్రి కొలుసు పార్థసారథి పర్యటన



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం లోని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాసానికి మంత్రి పార్థసారథి చేరుకుంటారు. అనంతరం 9.30 గంటలకు ఎమ్మెల్యే సోమిరెడ్డితో కలిసి తోటపల్లి గూడూరు మండలం వరిగొండ గ్రామంలోని హౌసింగ్ లేఅవుట్‌ను మంత్రి పరిశీలించి లబ్ధిదారులతో మమేకమవుతారు. ఉదయం 11:30 గంటలకు మంత్రి పార్థసారథి పొదలకూరు చేరుకుంటారు. పొదలకూరులో హౌసింగ్ లేఅవుట్‌ను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడతారు. మధ్యాహ్నం ఒంటిగంటకు నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సమావేశం అనంతరం నెల్లూరు సంతపేట లోని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసానికి చేరుకుంటారు. అక్కడ నుంచి ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకుని సాయంత్రం 6 గంటలకు తిరుపతి జిల్లా గూడూరు సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొని మహర్షి మహేష్ యోజీజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అక్కడి నుంచి రాత్రి 9 గంటలకు తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్‌కు చేరుకుని హైదరాబాద్‌కు వెళతారు.

## వేసవికాలంలో దొంగతనాలపై ఎస్ఐ అవగాహన




**బోగోలు, మేజర్‌న్యూస్ :** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఆరుబయట నిద్రిస్తున్న సమయంలో మహిళలు విలువైన ఆభరణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బిట్రగుంట ఎస్ఐ బొజ్జ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ.. వేసవి కాలంలో రాత్రి వేళల్లో ఆరుబయట నిద్రించే సమయంలో మహిళలు బంగారు ఆభరణ వస్తువులు చోరీకి గురికాకుండా భద్రపరుచుకోవాలని, బంగారు వస్తువులను సేఫ్టీ లాకర్లలో గాని బ్యాంకుల్లో ఉంచడం మంచిదని ఆరు బయట నిద్రించేటప్పుడు ఇంటికి తాళాలు జాగ్రత్తగా వేసుకోవాలని తెలిపారు. మార్కెట్లో సేఫ్టీ అలారం తాళాలు అమ్ముతున్నారని, అలారం తాళాలు వేసుకోవడం వల్ల దొంగతనం చేయడం కుదరదని, ఇంటికి ముందు వెనక భాగాల్లో సీ,సీ కెమెరాలు అమర్చడం ద్వారా దొంగతనాలను అరికట్ట వచ్చునని తెలిపారు. ప్రజలు వేసవి సెలవుల్లో ఊర్లకు వెళ్ళేటప్పుడు సమాచారాన్ని పోలీస్ స్టేషన్లో తెలిపితే ఆ ఇంటిపై పోలీస్ నిగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులు రోడ్లపై ఆరబోసిన ధాన్యం పట్ల వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, అతివేగం ప్రమాదకరమని రాత్రి సమయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించకుంటే ప్రాణానికే ప్రమాదమని సూచించారు. అనుమానిత వ్యక్తులు గ్రామంలో సంచరిస్తుంటే వెంటనే పోలీస్ స్టేషన్ నెంబర్ 08626-246233, మొబైల్ నెంబర్ 9440796338 నెంబర్ కు వెంటనే సమాచారాన్ని అందించాలని తెలిపారు.

## గర్భిణీలు జాగ్రత్తలు పాటించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గర్భిణీలు తమవంతుగా తగు జాగ్రత్తలు పాటించాలని ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ శేషారత్నం కోరారు. గురువారం హాస్పిటల్‌లో గర్భిణీలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ సుఖప్రసవాలు జరిగేందుకు గర్భిణీలు సహకరించాలని, వైద్యుల సూచనలు పాటించాలని, జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. సిజేరియన్ వద్దు-సాధారణ ప్రసవాలు ముద్దు అనే నినాదంతో ఆమె ఈ సదస్సు నిర్వహించారు. గర్భిణీలు వైద్యుల సలహాలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకుంటూ వ్యాయామం చేయాలని, తగిన విశ్రాంతి తీసుకోవాలని ఆమె సూచించారు. అలాచేస్తే సాధారణ కాన్పులు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ ఉషాసుందరి, డాక్టర్ కిరణ్, డాక్టర్ మమత, డాక్టర్ అనూష, పలువురు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్‌పల్లి పార్కును బాగుచేయాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎల్.ఆర్.పల్లిలో ఉన్న ఎస్ఎంకె పార్కును బాగుచేయాలని సిపిఎం నాయకులు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కమీషనర్ సి.గంగాప్రసాద్‌లకు వినతిపత్రాలు అందజేశారు. అనాదిగా ఈ పార్కులో చిన్నారులు, యువత ఆటలాడుకుంటుండేవారని, వయోవృద్ధులు వాకింగ్ చేస్తుండేవారని వారు పేర్కొన్నారు. కొంతకాలంగా ఈ పార్కు ముళ్ళచెట్లతో నిండుకొని నిరుపయోగంగా ఉందని వారు వివరించారు. ఆర్డీవో, తహశిల్దారు, ఎంఏవో కార్యాలయాలు, ఉన్నత, ప్రాథమిక పాఠశాల, కోర్టు, పోలీస్‌స్టేషన్, సిఐ కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్‌ట్రెజరి తదితర కార్యాలయాల మధ్య ఉన్న ఈపార్కు కంపచెట్లతో నిండుకొని నిరుపయోగంగా ఉండడం బాధాకరంగా ఉందని, వెంటనే బాగుచేయాలని, అలా చేయకుండా ప్రజాందోళనకు దిగుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఎం అధ్యక్షుడు కె.డేవిడ్‌రాజు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సందాని, రైతుసంఘ అధ్యక్షుడు పి.కృష్ణమోహన్, పలువురు సిపిఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆనంతో 18వ డివిజన్ నాయకులు భేటీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డిని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చింత రెడ్డి పాలెంలో వారి నివాసం నందు 18వ డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ సమస్యలపై ఆనం విజయకుమార్ రెడ్డి తో చర్చించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం స్థాయి వైసీపీ నాయకులు, 18వ డివిజన్ వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.